బిజినెస్

అదానీ గ్రూప్ ఆడిటర్ 'ఇవై'పై విచారణ..!

న్యూఢిల్లీ: అదానీ గ్రూపు కంపెనీలకు దీర్ఘకాలం ఆడిటర్‌గా వ్యవహరించిన 'ఇవై'పై భారత అకౌంటింగ్ రెగ్యూలేటరీ సంస్థ విచారణ ప్రారంభించిందని సమాచారం. ఇటీవల కొద్ది వారాల క్రితం నేషనల్ ఫైనాన్సియల్ రిపోర్టింగ్ అథారిటీ (ఎన్ఎఫ్ఆర్ఎ) ఇవై సంస్థకు చెందిన భారత సంస్థ ఎస్ఆర్ బాట్లిబోయిపై విచారణ చేపట్టిందని బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. ఎన్ఎఫ్ఆర్ఎ విచారణకు ఎంత సమయం పట్టవచ్చు లేదా ఆడిటర్, అదానీ కంపెనీలు ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంద నేది అస్పష్టంగా ఉంది. దీనిపై ఇవై, ఎస్ఆర్ బాట్లిబోయి ప్రతినిధులు స్పందిచడానికి నిరాకరించారు. అదానీ గ్రూపులోని ఐదు లిస్టెడ్ కంపెనీల మొత్తం ఉత్పత్తిలో సగం రెవెన్యూను కలిగి ఉన్నాయి. వాటికి ఎస్ఆర్ బాట్లిబోయి ఆడిటర్ సేవలను అందిస్తున్నాయి. అదానీ గ్రూపు అక్రమాలపై ఈ ఏడాది జనవరిలో హిండెన్‌బర్గ్ రిపోర్ట్ చేసిన విషయం తెలిసిందే. తమపై వచ్చిన తీవ్ర కార్పొరేట్ దుర్వినియోగ ఆరోపణలను అదానీ ఖండించినప్పటికీ సెబీతో సుప్రీంకోర్టు విచారణ జరిపిస్తోంది. ఇది ఆడిటర్ల పారదర్శకతపై మరింత ఒత్తిడి పెంచింది. ఈ పరిస్థితుల్లో బాట్లిబోయిపై విచారణ చర్చనీయాంశం అయ్యింది. హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో కొన్ని అదానీ కంపెనీలకు ఆడిటర్‌గా ఉన్న డెలాయిట్ హాస్కిన్స్ అండ్ సేల్స్ ఎల్ఎల్‌పి గత ఆగస్ట్‌లో రాజీనామా చేసింది. కొన్ని సంస్థలతో అదానీ పోర్ట్స్ లావాదేవీల గురించి తగినంతగా బహిర్గతం చేయకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఎస్ఆర్ బాట్లిబాయి ప్రస్తుత అదానీ గ్రూప్ అసైన్‌మెంట్ అదానీ పవర్‌తో ఎక్కువ కాలం కొనసాగుతోంది. 2018 నుండి ఐదేళ్ల పాటు అనేక లోపాలను గుర్తించినట్లు సమాచారం. అకౌంటింగ్ పరిశ్రమను నియంత్రించేందుకు 2018లో ఏర్పాటు చేసిన రెగ్యూలేటర్ అకౌంటింగ్ పరిశ్రమను నియంత్రించే చట్టాలు, వృత్తిపరమైన ప్రమాణాలు పెంచడానికి అమలు చేసే సంస్థగా ఉంది. లోపాలు చేసిన ఆడిటర్లకు జరిమానాలు జారీ చేయవచ్చు. ఒక దశాబ్దం పాటు ఆడిట్ సంస్థలు, వ్యక్తిగత ఆడిటర్లను డిబార్ చేయవచ్చు. గత ఐదేళ్లలో 40 మందికి పైగా డిబార్ చేసింది. కాగా.. అదానీ ఆడిటర్ ఇవైపై ఎలాంటి విచారణ కొనసాగనుందో వేచి చూడాలి. ఐఎల్అండ్ఎఫ్ఎస్ పుస్తకాలను ఆడిట్ చేసిన బాట్లిబాయ్ ప్రాథమిక ఆడిట్ అవసరాలను పాటించడంలో విఫలమైందని గతేడాది ఎకౌంటింగ్ రెగ్యూలేటర్ గుర్తించింది.

తగ్గిన క్రెడిట్ కార్డ్‌ల వినియోగం

ముంబయి : అధిక ధరలు ప్రజల కొనుగోలు శక్తిని తగ్గిస్తున్నాయి. సాధారణంగా పండుగ సీజన్‌లో కొనుగోళ్లు పుంజుకోవడంతో పాటుగా క్రెడిట్ కార్డుల చెల్లింపులు పెరుగుతాయి. కాగా .. ఈ ఏడాది సెప్టెంబర్‌లో 4.2 శాతం తగ్గి రూ.1.42 లక్షల కోట్లకు పరిమితమయ్యాయి. ఇంతక్రితం నెల ఆగస్ట్‌లో రూ.1.48 లక్షల కోట్ల వ్యయాలు జరిగాయి. ఆర్‌బిఐ గణంకాల ప్రకారం.. ఇండుస్ఇండ్ బ్యాంక్ క్రెడిట్ కార్డుల వాడకం 10.9 శాతం వృద్ధి చోటు చేసుకుంది. మిగితా అన్ని ప్రధాన బ్యాంక్‌లు జారీ చేసే క్రెడిట్ కార్డ్‌ల వ్యయం తగ్గింది. ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్సి బ్యాంక్ క్రెడిట్ కార్డుల వ్యయాలు వరుసగా 8.9 శాతం, 8.4 శాతం, 4.9 శాతం,1.8 శాతం చొప్పున నెలవారీ క్షీణతను చవి చూశాయి. ఆగస్ట్, సెప్టెంబర్ మాసాల్లో క్రెడిట్ కార్డు లావాదేవీల సంఖ్య కూడా 7 శాతం పతనమై 49,440కి పడిపోయాయి. క్రితం సెప్టెంబర్‌లో ఇ-కామర్స్ వెబ్‌సైట్‌లలో, క్రెడిట్ కార్డ్‌ల ఖర్చు 3 శాతం తగ్గి రూ.92,879 కోట్లుగా నమోదయ్యింది. ఈ ఏడాది నవంబర్‌లో దీపావళి పండుగ వస్తోన్న నేపథ్యంలో అక్టోబర్‌లో అధిక క్రెడిట్ కార్డ్ వ్యయాలు చోటు చేసుకోవచ్చని ఫిన్‌టెక్ సంస్థ కివీ సహ వ్యవస్థాపకుడు మోహిత్ బేడి పేర్కొన్నారు. దేశంలో నిరంతరం పెరుగుతోన్న ద్రవ్యోల్బణం వినియోగంపై ఆందోళన పెంచుతోంది. అధిక ద్రవ్యోల్బణం దృష్ట్యా ప్రజలు విచక్షణతో కూడిన వ్యయాలు చేస్తున్నారని ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ మైఖేల్ పాత్ర ఇటీవల పేర్కొన్నారు. ఇది అమ్మకాల వృద్ధిని మందగించేలా చేస్తోందన్నారు.

పెరిగిన పసిడి అక్రమ రవాణా

- ఆరు నెలల్లో 2వేల కిలోల స్మగ్లింగ్
- అధిక పన్ను రేట్ల ఎఫెక్ట్

న్యూఢిల్లీ: భారత్‌లోకి అక్రమంగా తీసుకొచ్చిన బంగారం భారీగా పట్టుబడుతోంది. కేంద్ర ప్రభుత్వం పసిడిపై అమలు చేస్తున్న హెచ్చు పన్ను రేట్ల నుంచి తప్పించుకోవడానికి స్మగ్లర్లు అడ్డదారుల్లో దిగుమతి చేసుకుంటున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన కాలంలో బంగారం స్మగ్లింగ్ 43 శాతం పెరిగి 2,000 కిలోలుగా నమోదయ్యింది. ఈ మొత్తం బంగారం భారత్‌లోకి అక్రమంగా దిగుమతి అయ్యిందని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ (సిబిఐసి) ఛైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ వెల్లడించారు. అత్యధికంగా మయన్మార్, నేపాల్, బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి భారత్‌లోకి బంగారాన్ని తీసుకొస్తున్నారన్నారు. గతేడాది ఇదే ఏప్రిల్ - సెప్టెంబర్ కాలంలో 1,400 కిలోలు, 2022-23లో మొత్తంగా 3800 కిలోలు పట్టుబడిందన్నారు. "బంగారం అక్రమ రవాణ పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. కేవలం కస్టమ్స్ సుంకం అధికంగా ఉండడం వల్లే కాదు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లోని ధరలను బట్టి కూడా అక్రమ రవాణా పెరుగుతుంది." అని సంజయ్ కుమార్ మీడియాతో అన్నారు. 'డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) రిపోర్ట్ ప్రకారం భారత్‌లో భారీ గిరాకీతో పాటు అధిక దిగుమతి సుంకం బంగారం స్మగ్లింగ్‌కు దారితీస్తుంది. బంగారంపై 12.5 శాతం కస్టమ్స్ డ్యూటీతో పాటు 2.5 శాతం ఎఐడిసి , మూడు శాతం ఐజిఎస్‌టి అమల్లో ఉంది. మొత్తంగా 18.45 శాతం పన్ను కట్టాల్సి ఉంటుంది. భారత్ బంగారం అవసరాల్లో అత్యధిక భాగం దిగుమతుల ద్వారానే సమకూరుతోంది.

ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలకు భారీ షాక్

- రూ.1 లక్ష కోట్లకు జిఎస్‌టి నోటీసులు

న్యూఢిల్లీ : ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. పన్ను ఎగవేతలకు పాల్పడిన సంస్థలకు జిఎస్‌టి అధికారులు నోటీసులు జారీ చేశారు. ఆయా కంపెనీలకు దాదాపుగా రూ.1 లక్ష కోట్ల విలువైన షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు జిఎస్‌టి సీనియర్ అధికారి వెల్లడించారు. ప్రభుత్వం సవరించిన జిఎస్‌టి చట్టం ప్రకారం అక్టోబర్ 1 నుంచి విదేశీ ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు భారతదేశంలో నమోదు చేసుకోవడం తప్పనిసరి. ఈ చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఎలాంటి సంస్థలు రిజిస్టర్ కాలేదు. ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పెట్టే బెట్టింగ్‌ల పూర్తి విలువపై 28 శాతం జిఎస్‌టి చెల్లించాలని ఆగస్టులో సవరించారు. కానీ ఇప్పటివరకు పన్ను చెల్లించని గేమింగ్ సంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. పన్ను చెల్లించని కంపెనీలపై ఇప్పటి వరకు సుమారు రూ.1లక్ష కోట్ల విలువైన నోటీసులు పంపిందని ఆ అధికారి పేర్కొన్నారు. అధిక పన్ను రేటుపై గేమింగ్ కంపెనీలకు, ప్రభుత్వానికి మధ్య వివాదం నెలకొంది. హెచ్చు పన్ను రేట్లను తగ్గించాలని.. శ్లాబు రేటు మార్చాలని ఆ రంగం డిమాండ్ చేస్తోంది.

ఐదో రోజూ మార్కెట్ల నేల చూపులు

- సెన్సెక్స్‌కు 523 పాయింట్ల నష్టం

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో పండుగ సీజన్ కానరావడం లేదు. వరుసగా ఐదో రోజు ఈక్విటీ మార్కెట్లు నష్టాలు చవి చూశాయి. బుధవారం బిఎస్ఇ సెన్సెక్స్ 523 పాయింట్లు కోల్పోయి 64,049కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 160 పాయింట్లు తగ్గి 19,122 వద్ద ముగిసింది. ఉదయం లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇజ్రాయెల్- హమాస్ మధ్య ఆందోళలు ఇన్వెస్టర్లల్లో విశ్వాసాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయి. మరోవైపు అమెరికాలో బాండ్ల రాబడులు పెరగడం, అధిక చమురు ధరలు, బంగారం కొనుగోళ్లు పుంజుకోవడం కూడా ఈక్విటీ మర్కెట్లపై ప్రభావం చూపుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బిఎస్ఇలో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 0.52 శాతం, 0.77 శాతం చొప్పున విలువ కోల్పోయాయి. సిప్లా, అపోలో హాస్పిటల్స్, ఎన్‌టిపిసి, అదాని ఎంటర్‌ప్రైజెస్, ఎస్‌బిఐ లైఫ్ సూచీలు ఒక్క శాతం మేర నష్టపోయాయి.

అమలుకాని పాత హామీలు

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన బహిరంగ సభల్లో మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విశాలంగా ప్రవహిస్తున్న కృష్ణ, తుంగభద్ర నదులున్నాయి. వీటిని ఆధారంగా చేసుకొని శ్రీశైలం రిజర్వాయరును ఏర్పాటు చేశారు. శ్రీశైలంలో తెలంగాణకు వాటా ఉంది. అందుకే మర బోట్ల ద్వారా మత్స్య కార్మికులకు చేపలు పట్టేందుకు ఉపాధి కల్పిస్తామని సీఎం చెప్పారు. వేలాది మంది ప్రజల సాక్షిగా ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదు. 1.55 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఉమామహేశ్వర ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేస్తామని చెప్పారు. మద్దిమడుగు దగ్గర కృష్ణానదిపై బ్రిడ్జి ఏర్పాటు ద్వారా ఇతర రాష్ట్రాలకు వందల కిలోమీటర్ల దూరం తగ్గించే అవకాశాలు ఉంటాయన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో 10 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. 1000 ఎకరాల్లో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎస్ఎల్‌బీసీలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయమైన ప్యాకేజీని అందజేస్తామన్నారు. లింగాలలో 83 సర్వే నెంబర్‌లో పట్టాలు ఇవ్వడమే గాక 95 సర్వే నెంబర్‌లో అమ్రాబాద్ రైతులకు హక్కులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సీ నియోజకవర్గమైన అచ్చంపేటలో మెగా లెదర్ పార్క్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈకో పార్కు ఏర్పాటు చేయడమేగాక అచ్చంపేట పట్టణంలో డిగ్రీ, పీజీ కళాశాలలు ఏర్పాటుచేసి ఉన్నత విద్యను అందిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. వనపర్తి బహిరంగ సభలో నిరుద్యోగులకు భృతి ఇస్తామనీ భరోసా ఇచ్చారు.

ఒక్కటీ అమలు కాలే..

సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో చేపల వేట కోసం మర బోట్ల ఏర్పాటు ఊసే ఎత్తడం లేదు. మద్దిమడుగు నుంచి మార్చాలకు బ్రిడ్జి ఏర్పాటు చేస్తే ఆంధ్రప్రదేశ్‌లో అనేక వ్యాపార కార్యక్రమాలు కుటుంబ సంబంధాలకు అవకాశం ఉంటుంది. అదీ కార్యరూపం దాల్చలేదు. వనపర్తిలో కళాశాల ఏర్పాటు ఊసే మరిచారు. ముఖ్యమంత్రి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మళ్లీ ఎన్నికల ప్రచారం కోసం జిల్లాకు రావడం పట్ల ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

'నిజం గెలవాలి'కి తెలుగు మహిళల సంఘీభావం

నవతెలంగాణ-హైదరాబాద్

కార్యకర్తల కోసం నేనున్నానంటూ నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' కార్యక్రమం సఫలీకృతం కావాలని తెలుగు మహిళ అధ్యక్షురాలు భవనం శకీలారెడ్డి, ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన అన్నారు. బుధ వారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో మీడియాతో సంయుక్తంగా మాట్లాడారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో మరణించిన వారి కుటుంబాలను 'నిజం గెలవాలి' బస్సు యాత్ర ద్వారా పరామర్శించనున్నారని చెప్పారు. బాబును జైల్లో నిర్బంధించి 47 రోజులైనా, తన భర్త బాధ్యతను స్వీకరించడమే అభినంద నీయమన్నారు. ఈ యాత్రకు మేమంతా మద్దతు తెలుపుతున్నట్టు చెప్పారు. ఏపీలో అప్రకటిత కర్ఫూను అమలు చేస్తూ. కార్యకర్తల ధైర్యాన్ని దెబ్బ తీయాలని వైసీపీ ప్రభుత్వం చూస్తున్నదన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయిలా అడుగులేస్తున్న భువ నేశ్వరి వెనుక మేమున్నామని చెప్పారు. స్వాతంత్ర్యోద్యమంలో సరోజినీ నాయుడు, అనిబిసెంట్ తరహా పాత్రను నేడు భువనేశ్వరి పోషిస్తున్నారని వివరించారు. కార్యకర్తల్లో నైరాశ్యం పోగొట్టడానికి ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. చంద్రబాబు ఆదర్శాలు భువనేశ్వరి ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. సమా వేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి బుడిగి అనూప్ కుమార్ పాల్గొన్నారు.

గాజాలో ఆరోగ్య వ్యవస్థను పునరుద్ధరించండి

అంతర్జాతీయ సమాజాన్ని కోరిన పాలస్తీనా



గాజా: గత 24గంటల్లో మరణించిన 756మంది పాలస్తీనియన్లతో సహా గాజాలో 6,546మంది మరణించారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. వీరిలో 2,704మంది పిల్లలు వున్నారు. ఇప్పటివరకు 17వేల మందికిపైగా గాయపడ్డారు. గాజాపై ఇజ్రాయిల్ నిరంతరంగా కొనసాగిస్తున్న బాంబు దాడులు, వైద్య సరఫరాలు, సిబ్బంది కొరత కారణంగా మొత్తంగా గాజాలో ఆరోగ్య వ్యవస్థ కుప్పకూలిందని ఆరోగ్యశాఖ ప్రతినిధి తెలిపారు. తక్షణమే ఈ వ్యవస్థ పునరుద్ధరణకు జోక్యం చేసుకోవాల్సిందిగా ఆయన అంతర్జాతీయ సమాజాన్ని కోరారు. ఈ పరిస్థితులపై తాము ఎన్ని హెచ్చరికలు చేసినా ప్రపంచ దేశాలు పట్టించుకోవడం లేదని అన్నారు. గాజాలో 30శాతానికి పైగా ఆస్పత్రులు మూత పడ్డాయని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో మూడింట రెండు వంతులు మూతపడ్డాయని తెలిపింది. బాంబు దాడులతో ధ్వంసం కావడం, ఇంధన కొరత కారణంగా ఈ పరిస్థితులు తలెత్తాయని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. ఇజ్రాయిల్ బాంబు దాడులతో గాజా పొరుగు ప్రాంతాలన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయి. అక్కడ జీవన పరిస్థితులన్నీ అస్తవ్యస్థంగా మారాయి. గాజాలో పాలస్తీనా జర్నలిస్టు సయీద్ అల్ హలాబి బుధవారం ఉత్తర గాజాలో జరిగిన బాంబు దాడిలో మరణించారు. ఇప్పటివరకు 21మంది పాలస్తీనా జర్నలిస్టులు మృతి చెందగా, ముగ్గురు ఇజ్రాయిల్, ఒక లెబనాన్ జర్నలిస్టు కూడా చనిపోయారు. గాజాలో ఇజ్రాయిల్ సాగించే యుద్ధంలో ఎలాంటి ప్రత్యక్ష ప్రమేయం వద్దని ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతాహ్ అల్ సిసి తన మిలటరీని హెచ్చరించారు. ఆ దిశగా తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. సంక్షోభ సమయాల్లో హేతు బద్ధంగా, సంయమనంతో వ్యవహరించే చరిత్ర ఈజిప్ట్ ఆర్మీకి వుందని అన్నారు.

లండన్‌లో శివ్ నారాయణ్ జ్యువెలర్స్ ప్రివ్యూ

హైదరాబాద్: లండన్‌లో జరిగిన ప్రత్యేక ప్రివ్యూతో శివ్ నారాయణ్ జ్యువెలర్స్ అంతర్జాతీయ మార్కెట్లోకి ప్రవేశించినట్లు తెలిపింది. వాలెస్ కలెక్షన్ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి సుధా రెడ్డి హాజరై సహా హోస్ట్‌గా వ్యవహరించారని పేర్కొంది. "శివ్ నారాయణ్ జ్యువెలర్స్ కేవలం ఆభరణాలు మాత్రమే కాదని, అభిరుచి, చరిత్ర, తరతరాలుగా సాగే కలల కథ అని ఆ సంస్థ ఎండి తుషార్ అగర్వాల్ పేర్కొన్నారు. తమ సంస్థ 10 గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్‌ను పొందిందని ఆయన గుర్తు చేశారు.

డిసెంబర్‌లో జైపూర్ జ్యువెలరీ ప్రదర్శన

హైదరాబాద్: వచ్చే డిసెంబర్‌లో జైపూర్ జ్యువెలరీ షోను ఏర్పాటు చేస్తున్నట్లు జెజెఎస్ గౌరవ కార్యదర్శి రాజీవ్ జైన్ తెలిపారు. హైదరా బాద్‌లో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ.. ఈ రోడ్‌షోలో వివిధ నగరాల నుంచి పలువురు అభరణాల వర్తకులు జ్యువెలర్స్ హాజరయ్యారు. డిసెంబర్ 22 నుంచి 25వరకు జరగనున్న 21వ ఎడిషన్ ప్రదర్శనకు అంతర్జాతీయ వర్తకులు కూడా హాజరు కానున్నారన్నారు. దాదాపు 40వేల మంది సందర్శకులు హాజరు కావొచ్చన్నారు.

WALK-IN-INTERVIEW

PRINCIPAL

Any P.G. with Spl. M.Ed (LD or ID) Ph.D. Candidates are preferable. Education -55% of marks, 10 years of Teaching Experience Min. 5 years in Spl. B.Ed. College & Min. 5 years in Spl. School

LECTURERS

(For all subjects) M.A./M.Sc., with Spl. M.Ed (LD or ID) of Marks. In any of the Degree NET/SLET. Qualified Candidates are preferable & Min. 2 Years Spl. B.Ed. Teaching Experience.

THAKUR HARIPRASAD INSTITUTE OF RESEARCH AND REHABILITATION FOR THE MENTALLY HANDICAPPED
Vivekananda nagar, Dilsukhnagar. Hyderabad, TS-500060
Mobile: 9597043676

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO. 2190 OF 2022

Between :
ICICI BANK LTD
Rep.by its Authorized Officer, Hyderabad. ...Plaintiff
And
SYED ARBAAZ ...Defendant

To,
Syed Arbaaz,
H.No: 1-5-290/1, Zamistanpur, Near Martinat High School, Musheerabad, Hyderabad-500020 ...Defendant

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on **09.11.2023.** You are hereby directed to appear before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on **09.11.2023** at **10.30 A.M.,** failing which the matter will be decided in your absence.

"BY ORDER OF THE COURT"

M.V. KINI & Co., Advocates & Solicitors, Office at H. No. 1-8-308/5/1, No. 301 & 302, 3rd Floor, Patigadda, Begumpet, Hyderabad - 500 016.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెసరర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	శివ స్వరూప / LBHYD00005505915 LBHYD00005492750	ఆస్తికి సంబంధించి ఇంటి నెం.377/ఎల్ఐజి (జిహెచ్ఎంసి నెం.15-26-377/ఎ, పిటిఐఎన్ నెం.1141513867), గ్రౌండ్, మొదటి మరియు రెండు అంతస్తులు, విస్తీర్ణం 111.11చ.గ. లేదా 92.90చ.మీ.కు తత్సమానం, కూకట్‌పల్లి గ్రామం, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్, కూకట్‌పల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, మరియు హద్దులు: ఉత్తరం: 20'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇంటి నెం.356/ఎల్ఐజి, తూర్పు: ఇంటి నెం.376/ఎల్ఐజి, పడమర: ఇంటి నెం.378/ఎల్ఐజి. / లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది: 20-10-2023	03.08.2022/ Rs. 1,15,29,523.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: 26, అక్టోబర్, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు(లెవల్2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, ఘనే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలీ, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు **శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్** వారు **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**తో అమాల్గమేట్ అయ్యారు, దీని తదనంతరం **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్**గా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**గా మార్పుదం జరిగింది. రుణ సదుపాయాన్ని పొందినప్పటికీ రుణగ్రహీతలు/హామీదారులు బకాయి ఉన్న తేదీల నాటికి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. బకాయిలను సకాలానికి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క నిర్దేశాలు/మార్గదర్శకాల ప్రకారం వారి యొక్క అకౌంట్‌సు నాన్ పెర్ఫామింగ్ అస్సెట్‌గా వర్గీకరించడం జరిగింది. దీనికి అనుగుణంగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం మరియు సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్‌కు అనుగుణంగా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బకాయిలు చెల్లించాల్సిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు దిగువ పేర్కొన్న తేదీల్లో పంపించారు. **సర్ఫేసి యాక్ట్,2002**లోని సెక్షన్ 13(2) ప్రకారం అసలు మరియు భవిష్య వడ్డీతో పాటుగా ఒప్పంద వడ్డీరేటు, ఇన్సిడెంటల్ వ్యయాలు, కాస్ట్, చార్జీలను కలుపుకొని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులకు తెలియజేయడం జరిగింది. వారి యొక్క చిరునామా తెలిసిన చిరునామాలకు పంపించిన నోటీసులు బట్వాడా కాకుండా తిరుగు రాకీడు లేకుండా వచ్చిన కారణంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది. రుణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం తన